నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 10, జూన్ 2024
పేజీలు: 04



# మద్దిమడుగు అంజన్న స్వామి ఆదాయం కోట్లలో.. అభివృద్ధిలో వెనక్కి..







## చెత్తాచెదారం, దుర్వాసనతో ఆలయ పరిసరాలు

- ఈ ఆలయానికి ఏకచత్రాధిపతిగా ఆయన ఒక్కడే.. అక్కడ ఆయన చెప్పిందే వేదం..
- సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ ఉండడమే పెద్ద శాపమా?
- ఈవో ఎవరో మాకు కంఠ కనబడట్లేదు అంటున్న గ్రామస్తులు
- వారంలో ఒకటి రెండుసార్లుగా చుట్టపు వస్తున్న ఈవో
- ఆ సీనియర్ అధికారి ఆడిందే ఆట పాడిందే పాట
- ఆలయ అభివృద్ధికి ఫారెస్టు అడ్డంకులే ప్రధాన కారణం
- ఇది మద్దిమడుగు అంజన్న స్వామి సన్నిధిలో జరుగుతున్న తతంగం
- తక్షణమే ఆ అధికారిని విధులనుండి తొలగించి.. పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేపట్టాలి: భక్తులు, గ్రామస్తుల డిమాండ్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 9:

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆదాయంలో అత్యధికంగా నిలువ ఉన్న ఏకైక ఆలయం మద్దిమడుగు ఆలయంగా పేరుంది. ఈ అంజనేయ స్వామి ఆలయానికి ప్రతి ఏటా కోట్ల మీదనే ఆదాయం వస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఆదాయంలో మూడో స్థానంలో ఉంది. అసలు ఈ ఆలయం ఎక్కడ ఉందో ఒక్కసారి తెలుసుకుందాం.... ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మిగతా 2లో..

## బండి సంజయ్‌కి నెమలికొండ వేణుమాధవ్

# ఘన సన్మానం



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్09:

నూతన కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారిని న్యూఢిల్లీలోని ఆయనవాసంలో బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు నెమలికొండ వేణుమాధవ్ ఘనంగా సన్మానించారు. తెలంగాణలో బిజెపి గణనీయమైన అభివృద్ధి సాధించడంలో బండి సంజయ్ పాత్ర చెప్పుకోదగ్గదని అన్నారు. మంత్రివర్గంలోకి తీసుకోవడం సామాన్య కార్యకర్తకు ఇచ్చిన గౌరవం అని వేణుమాధవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలు అందరికీ తగిన గుర్తింపు ఉంటుందని, అది బిజెపి ప్రత్యేకత అని పేర్కొన్నారు. బండి సంజయ్ సన్మానించిన సమయంలో రాష్ట్ర నాయకులు జీ మనోహర్ రెడ్డి మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# మద్దిమడుగు అంజన్న స్వామి ఆదాయం కోట్లలో.. అభివృద్ధిలో వెనక్కి..



## ప్రేమ పెళ్లి వీరి పాలిట శాపమా?

- పెళ్లయిన సంవత్సరానికి తిరిగిరాని లోకాలకు వెళ్లిన నవ దంపతులు మృతి
- పొలంలో ఉరేసుకున్న భార్యాభర్తలు
- జినుకుంటలో అలుముకున్న విషాదం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 9:**

ప్రేమించి పెళ్లి చేసుకున్న పాపాన ఇద్దరు నవ దంపతులు వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకొని చనిపోయిన సంఘటన బల్మూరు మండలం జినుకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం నాడు ప్రేమ వివాహం . చేసుకున్నారని నేపంతో తల్లిదండ్రులు గట్టిగా మందలించడం పట్ల మనస్థాపానికి గురై భార్యాభర్తలు ఇద్దరు ఒకే చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని బల్మూర్ ఏఎస్ఐ రేనయ్య తెలిపారు. ఆదివారం చెట్టుకు ఉరేసుకొని మృతి చెందిన ఇద్దరు నవ దంపతులు మృతి చెందిన సంఘటన స్థలానికి అచ్చంపేట సీఐ రవీందర్ సంఘటన స్థానానికి చేరుకొని పూర్తిస్థాయిలో చేపడుతు న్నామన్నారు. ఏఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జిను కుంటకి చెందిన ఎం. మహేష్, పోలె భానుమతి సంవత్సరం క్రితమే ప్రేమ వివాహం చేసుకున్నారని తెలిపారు. గతంలో వీరి ప్రేమ , పెళ్లి వ్యవహారంలో అమ్మాయి మైనర్ కావడం పట్ల మహేష్ పై కేసు నమోదు కావడంతో సంవత్సరం పాటు జైలు జీవితం గడిపి బయటికి వచ్చారన్నారు. అనంతరం మహేష్, భాను మతిలు ఒకరికొకరు ఇష్టపడి పెళ్లి చేసుకున్నరన్నారు. ఇద్దరు ఇష్టపడి ఒక సంవత్సరం పాటు సంతోషంగానే ఉండడం జరిగిందని, ఇష్టం లేని పెళ్లి చేసుకోవడంతో తల్లిదండ్రులు ఘాటుగా మందలించడంతో భార్యాభర్తలు మనస్థాపానికి గురై వ్యవసాయం పొలంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయారని తెలిపారు. మృతురాలు తల్లి ఎల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ రేణయ్య తెలిపారు. పెళ్లయిన సంవత్సరం పూర్తికాకుండానే భార్యాభర్తలు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పట్ల మండలం, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



(మొదటిపేజీ తరువాయి..)

మండలం మద్దిమడుగు గ్రామంలో అంజనేయ స్వామి కొలువుదీరాడు. ఈ ఆలయం కొంగు బంగారంగా పిలిస్తే పలికే అంజన్న స్వామి దగ్గరికి భక్తులు శుక్ర, శని, ఆదివారాల్లో భక్తులు వేల సంఖ్యలో వస్తుంటారు. ముఖ్యంగా నల్గొండ జిల్లా నుండి అదేవిధంగా ఆంధ్ర తెలంగాణ బార్డర్ పరిసర ప్రాంతాల నుండి భక్తులు అత్యధికంగా వస్తుంటారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కూడా భక్తులు వస్తుంటారు. శుక్ర, శని, ఆదివారాల్లో దాదాపు 5వేల నుండి 10వేల వరకు పై చిలుకు భక్తులు వస్తుంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆంజనేయ స్వామి ఉత్సవాలు ప్రతి ఏటా రెండు పర్యాయలుగా కొనసాగుతాయి. ఉత్సవాల సందర్భంగా దాదాపుగా రూ. 60 నుండి 70 లక్షలు వస్తాయని తెలిపారు. అదేవిధంగా లడ్డు, తల నీలాలు, కొబ్బరికాయల వేలం పాటలో టెండర్ల ద్వారా ఆదాయం మెండుగానే ఆలయానికి వస్తుందన్నారు. ఇంత ఆదాయం వస్తున్న అభివృద్ధిలో అమెడ దూరం ఉంటుందని భక్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

### ఏకచిత్రాధిపతిగా ఆలయానికి ఒక్కడే.. తను ఆడిందే ఆట పాడిందే పాట..

గత 20 సంవత్సరాలకు పైబడి మద్దిమడుగు అంజనేయ స్వామి ఆలయంలో ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతూ... నేటి వరకు ఉండడం పట్ల సర్వం తెలుసు అన్న విధంగా తను ఆడిందే ఆట.... పాడిందే పాట... అన్న చందంగా ఆ ఉద్యోగి వ్యవహరిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు క్షేత్రస్థాయిలో వెల్లువెత్తుతున్నాయి. తన కళ్ళముందే ఎంతోమంది ఈవోలు మారిన తను మాత్రం ఇక్కడి నుండి మారకపోవడం వెనక మతలాబు ఏంటని పలువురు ప్రజానీకం గుసగుసలాడుకుంటున్నారు. ఆలయంలో ఎక్కడ ఎవరిని పెట్టాలో, ఎవరితోటి సంప్రదించాలో, ఎవరైతే నా మాట వింటారో, అన్న ధోరణిలో ముందుకు వెళ్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న ఆ వ్యక్తిని తక్షణమే విధుల నుండి తొలగించి, వారిపై పూర్తిస్థాయిలో ఎంక్వైరీ చేపట్టాలని భక్తులు, గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

### ఆలయ పరిసర ప్రాంతాలు చెత్త చెదారం, దుర్వాసనతో వెదజల్లుతున్న వైనం..

తెలంగాణ రాష్ట్రంలోని పేరుగాంచిన ఆలయంలో మద్దిమడుగు క్షేత్రం ఒకటి ఈ ఆలయానికి నిత్యం ప్రజల, భక్తుల తాకిడి వేళల్లో ఉంటుంది. అలాంటిది ఆలయ అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత విషయంలో ఎవరు పట్టించుకోకపోవడం ఏంటని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఈవో రంగాచారి వారంలో ఒకటి, రెండుసార్లు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని గ్రామస్తులు, భక్తులు ఆక్రసిస్తున్నారు. ఆలయంలో ప్రభుత్వ ఉద్యోగులు రెగ్యులర్ 18 మంది, కాంట్రాక్టుకు సంబంధించిన మరో 3 మొత్తం 21 మంది ఉద్యోగ సిబ్బంది ఉన్నారు. ఈ ప్రాంతంలో సిగ్నల్ లేకపోవడంతో ఎవరు ఎక్కడ వీధుల్లో ఉంటున్నారో తెలియనీ పరిస్థితి కూడా దాపరించింది. ఆలయ అభివృద్ధి పరిసర అవసరాల కోసం సిబ్బందికి 10 మొబైల్ వాకీటాక్ లను ఉపయోగిస్తున్నారు. అయినప్పటికీ ఆలయ అభివృద్ధి పరిశుభ్రత విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలం అవుతున్నారని ఆరోపనలు వినిపిస్తున్నాయి. శనివారం నేటి ఫోకస్ దినపత్రిక ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి చూడగా ఆలయ పరిసర ప్రాంతమ%శీ%త దుర్వాసనతో కంపు కొడుతుందని గ్రామ ప్రజలు దగ్గరికి వచ్చి ఆరోపిస్తూ తెలిపారు. నేటి వరకు ఇక్కడికి ఎవరైనా ఉన్న ఈవోలు అంతా ఆ అధికారి ముందు అందరూ తల ఊపవాల్సిందేనని గ్రామస్తులు తెలిపారు.

### ఆలయ అభివృద్ధికి ఫారెస్ట్ అడ్డంకులే కారణం..

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో ఏ పని చేపట్టాలన్న అటవీ శాఖ నిబంధనలకు లోబడి పని చేయక తప్పదని... ఆలయం ఎండోమెంట్లో కలిసినప్పటి నుండి నేటి వరకు రూ.13 కోట్లకు పైబడి ఆదాయం ఉందని ఆలయ జూనియర్ (అండ్) సీనియర్ అసిస్టెంట్ జైపాల్ రెడ్డి నేటి ఫోకస్ దినపత్రికతో తెలిపారు. భక్తుల రద్దీ పెరిగిన అభివృద్ధి చేయడంలో ఆమడ దూరంలో ఉన్నామని ఆయన తెలిపారు. దీనికంతటికీ కారణం ఫారెస్ట్ నిబంధనలకు లోబడి పని చేయాలని తెలిపారు. నిబంధనలకు అతిక్రమించి పనులు చేస్తే చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆలయ విస్తరణ 12 ఎకరాల 17 కుంటల భూమి ఉందన్నారు. అభివృద్ధి చేయాలన్న సంబంధిత దేవాదాయ శాఖ కు ఎన్నో మార్లు వినతులు పంపించడం జరిగిందన్నారు. అయినప్పటికీ క్లియరెన్స్ అటవీశాఖ వారు ఇవ్వకపోవడం పట్ల



డెవలప్మెంట్ లో జాప్యం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఆలయ అభివృద్ధి దాతల సహకారంతోనే ముందుకు వెళుతుందని నేటి ఫోకస్ న్యూస్ తో తెలిపారు.









నేటి ఫోకస్ న్యూస్






# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్09:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలము నాగ్సన్ పల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లి గ్రామ శివారు 65వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీజీపూర్ జిల్లా దేవరపురం మండలం ఉన్నాల్ గ్రామానికి సమ్రీన్ (35), షాబేజ్ దంపతులతో పాటు జునాహిద్, అబ్దుల్లా కొడుకులతో కేఏ 35 ఎఎన్6126 షిఫ్ట్ కారులో హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో సదాశివపేట మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లి గ్రామ శివారు 65 జాతీయ రహదారిపై ఎమ్‌హెచ్ 04 ఎఫ్‌యు 8801 గల ట్యాంకర్ యూటర్న్ చేస్తున్న క్రమంలో కారు ట్యాంకర్‌కు డీ కొట్టింది. వెనుక నుండి వస్తున్నటీఎన్ 52 పి 8496 గల లారీ అతివేగంతో కారుతో పాటు ట్యాంకర్‌ను డీ కొట్టడంతో ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయ్యింది. కారులో ప్రయాణిస్తున్న సమ్రీన్, ట్యాంకర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలకు కాళుకు తీవ్రగాయాలు అయ్యాయి. మృతి చెందిన ట్యాంకర్ డ్రైవర్ ఎవరన్నది ఇంకా తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కాకుండా క్రేన్ సహాయంతో వాహనాలను తొలగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మహేష్‌గ్రైడ్ తెలిపారు.

**రెండు గంటల పాటు పిల్లల నరకయాతన..**

ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు పిల్లలు కారులో ఇరుక్కుపోయారు. రెండు గంటల పాటు ఆ చిన్నారులు నరకయాతన పడ్డారు. అటువైపు వెళ్తున్న వాహనాదురులు ఆ ఇద్దరు పిల్లలను వెళికి తీయడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు జేసీబీ సహాయంతో కారును వేరు చేసి ఇద్దరు పిల్లను కాపాడారు. కాళుకు తీవ్రగాయాలు కావడంతో స్థానికి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లకు మోక్షం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** నాచారం డివిజన్‌లో గత ప్రభుత్వంలో 2సంవత్సరాల క్రితం మంజూరైన సీసీ రోడ్లు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో చర్చించి వారి సహకారంతో రోడ్లు వేయించడం జరిగింది కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.








## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు

# ఆత్మీయ అభినందన సభ

- 6వ వార్డులో ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్‌కు సన్మానం
- నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ గణేష్‌కు అభినందనల వెల్లువ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 9:**

కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని వారి సమస్యలు తీరుస్తానని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ కు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానం చేశారు. శ్రీ గణేష్ మాట్లాడారు... తనను ప్రజలు ఎంతో విశ్వాసంతో ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రజలు



తనను ఘనంగా సన్మానిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతిచోట తనకు ఆదరణ లభిస్తుందని ప్రజలకు సేవానందిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ... నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే శ్రీ గణేష్ తోనే సాధ్యమని తెలిపారు. ప్రవీణ్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఆరో వార్డు లోని వివిధ బస్తి కాలనీల ప్రజలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, డోలు చప్పులతో కోలాహాలంగా ప్రవీణ్ యాదవ్ నివాసం వరకు శ్రీ గణేష్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డం పాపయ్య యాదవ్, వెంకటేష్, సతీష్ యాదవ్, కిషోర్ యాదవ్, బాలరాజు యాదవ్, మహేష్ యాదవ్, కంటోన్మెంట్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శాంతి, స్వరూప, భాగ్య, ప్రవళిక, బాలకృష్ణ, గోవర్ధన్, స్వామి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత జర్నలిస్టులందరికీ బస్సుపాస్ సౌకర్యం కల్పించాలి

- వన్ బై థర్డ్ బస్సు పాసులను రాష్ట్ర వ్యాప్తంగా వర్తించే విధంగా చూడాలి
- జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలి
- జర్నలిస్టుల యూనియన్ టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు నాయక్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూన్ 9:**

గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి రాష్ట్రస్థాయి బస్సుపాస్ ల సౌకర్యాన్ని వర్తింపజేయాలని అదేవిధంగా నియోజకవర్గాల్లో ఆర్సి ఇన్చార్జిబుల్గా కొనసాగుతున్న వారికి గతంలో 1/3 బస్సు పాసులను జారీ చేశారని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా బస్సు పాసులు పొందే విధంగా చూడాలని జర్నలిస్టు యూనియన్ (టీయూడబ్ల్యూజే %ఎ%-143) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందునాయక్ కోరారు. గత ప్రభుత్వం జారీచేసిన అక్రిడేషన్ కార్డులు ఈ నెల 30వ. తేదీతో ముగియనుండడం జరుగుతుందన్నారు. కొత్త అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వం త్వరి త్వరగాతిగా



ప్రారంభించాలని చందు నాయక్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా జారీ చేసే అక్రిడేషన్ కార్డులతో పాటు ఈసారి గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా రాష్ట్రస్థాయి బస్సు పాసులను కల్పించాలని డిమాండ్ చేశారు.

నూతన ఉత్సాహంతో కొత్త ప్రభుత్వం కొలువుధీరడం పట్ల రాష్ట్రంలో జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్న ఇండ్లస్థలాల సమస్యతోపాటు అసంపూర్తిగా ఉన్న హెల్త్ కార్డుల పనితీరు, ఇతర సమస్యలు పరిష్కారం అవుతుందనే ఆశతో ప్రతి జర్నలిస్టు ఎదురుచూస్తున్నరన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు మీడియా యజమాన్యాలు ఎలాంటి జీతభత్యాలు ఇవ్వకున్నా కేవలం సమాజానికి తమ వంతు సేవలు అందించాలనే ఉద్దేశంతో జర్నలిజంపై మమకారంతో ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొని జర్నలిజంలో కొనసాగుతున్నరన్నారు. మీడియా రంగానికి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులే ప్రతి సమస్యను వెలుగులోకి తీసుకురావడానికి ప్రధాన పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు మూలస్తంభాలని తెలిపారు. అలాంటి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులను ప్రభుత్వం అక్కున చేర్చుకొని దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు. మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధి వరకే బస్సుపాసు వర్తిస్తుందని, ఇతర అవసరాలరిత్యా హైదరాబాద్ భాగ్యనగరం అందరికీ అవసరాల రీత్య కోసం ఉన్నదన్నారు. ఇతర జిల్లాలకు వెళ్లాలంటే సొంత డబ్బులతో ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు. హైదరాబాదు నగరంకు అన్ని జిల్లాల జర్నలిస్టులకు బస్సు పాసులు వర్తించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి చూడాలన్నారు. అత్యవసర మెరుగైన వైద్యం, ఇతర అవసరాల కోసం హైదరాబాద్ తప్పనిసరిగా మారిందన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు 1/3 బస్సుపాసులు కాకుండా రాష్ట్రస్థాయి ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు యూనియన్ నాయకత్వాలు స్పందించి అక్రిడేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు రాష్ట్రస్థాయి ఉచిత బస్సుపాసులు ఇప్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కోరారు.

# మహనీయుల విగ్రహావిష్కరణలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:**
మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో అరుంధతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని విగ్రహాల ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ భారతదేశ ప్రజల భవిష్యత్ తరాల కోసం రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్ ఆయన చేసిన కృషి త్యాగం అజరామరం ఈరోజు అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ఓటు హక్కు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం అంటే వారి అత్యున్నత ఆశయాలు భవిష్యత్ తరాలకు తెలియపరచడమే అదేవిధంగా భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ పేరు పొందిన స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త ఆనాటి సమాజంలో చదువుకు దూరమైన దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దిగిన జనుల కోసం శ్రమించిన సంస్కరణ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన జీవితాన్ని నీటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే కొని యాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు గొల్లూరి అంజయ్య, కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవ చేయాలి

- **టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్. సీనియర్ జర్నలిస్టు, మల్యాల బాలస్వామి**
- **నీట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన జిల్లా జర్నలిస్టులు**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వైద్య విద్యలో రాణించి పేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్టు నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి అన్నారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో జర్నలిస్ట్ మాధవ రావు, సుధా జ్యోతి దంపతుల కూతురు ప్రణతి సిందేను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజ సేవలో జర్నలిస్టు పాత్ర పోషిస్తున్న మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిజం లో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ప్రణతి సిందే భవిష్యత్తులో వైద్యరంగంలో ఉన్నతంగా స్థిరపడి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యాకూబ్, లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, గంధం దినేష్, కుమార్, మల్లికార్జున్, శ్రీనాథ్, తరుణ్, విద్యార్థిని తల్లిదండ్రులు మాధవరావు సిందే, సుధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరై ఆశీర్వదించారు. పెద్దమందడి మండలంలోని వెల్టూర్, మంగంపల్లి, జగత్ పల్లి, వనపర్తి పట్టణంలోని అల్వాల గ్రామానికి చెందిన ఏఎస్ఐ వెంకటేశ్వర రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంతో పాటు శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపూర్ తదితర గ్రామాల్లో జరిగిన శుభకార్యాల్లో ఆయన పాల్గొన్నారు.



## విజయ వర్ధన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. విజయవర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో స్టంట్సు వేయించుకొని పెబ్బేరు లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్, రామచంద్ర రెడ్డి, రంజిత్, యాపర్ల రామ్ రెడ్డి, సత్యశీల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూగూరు దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పెబ్బేరు మండలం సూగూరు హజరత్ సయ్యద్ ఫకీరుల్లా షా దర్గాను ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. దర్గాలో గందోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడంతో ఆయన వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది తెలంగాణలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.







## ఘనంగా జీనియస్ స్కూల్ ప్రారంభం..

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, వామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్9:**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్షవెన్స్ భవనమును స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభా కర్, రాష్ట్ర పరిశ్రమల పరిశ్రమల మౌలిక సదుపాయాల సమస్త చైర్మన్ శ్రీ నిర్మల జగ్గారెడ్డి, సంయుక్తంగా ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ అపర్ణ పాటిల్, వైస్ చైర్మన్ చింత గోపాల్,బిజెపి నియోజకవర్గ నా యకులు శ్రీ దేశ్పాండే,రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మండల జెడ్పిటిసి గడిల రామ్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముని పల్లి సత్యనారాయణ,సాతాని శ్రీశైలం, నాగరాజు గౌడ్, మార్కె ట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ,బిజెపి నాయకులుతోట చంద్రశేఖర్,సంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్,రావు,సదాశివపేట మండల సర్పంచులు, ఎంపీటీసీలు, సదాసిపేట పట్టణ విద్యావేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, సెక్రటరీ పులవంక వీణ,అధ్యక్షులు ముద్ద నాగనాథ్, ఉపాధ్యక్షులు కూచి శ్రీనివాస్, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రణీత రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**
నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో జాన్సన్ గ్రామర్ స్కూల్ కి వెళ్లే దారిలో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు నిధులు ఎన్నికల ముందు మంజూరు చేయడం జరిగింది వివిధ కారణాల వల్ల ఆలస్యమైన రోడ్డు చివరిగా వేయడం జరిగింది ఇప్పటికే రాఘవేంద్ర నగర్ చుట్టుపక్కల అన్ని కాలనీలలో సిమెంట్ రోడ్లు దాదాపుగా 90% పూర్తి చేయడం జరిగింది. మిగిలిన రోడ్లు కూడా త్వరలోనే మంజూరు చేయించి వేయిస్తామని కార్పొరేటర్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ , రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

